పత్రికా ప్రకటన

వివిఎంఆర్డిఏ గ్రీవెన్స్ కు 8 వినతులు

వారంలోగా ఖచ్చితంగా పరిష్కారం కావాలి

ఇంజినీర్లు పనివారీగా ప్రగతి నివేదికలివ్వాలి

వివిఎంఆర్డిఏ కమిషనర్ పి. కోటేశ్వర రావు

విఎంఆర్డిఏ, డిసెంబర్ 23: ప్రతి సోమవారం విఎంఆర్డిఏ లో నిర్వహించే ఓపెన్ ఫోరం గ్రీవెన్స్ కు ఈ సోమవారం 8 దరఖాస్తులు అందాయి. ఈ దరఖాస్తులను విఎంఆర్డిఏ కమిషనర్ పి. కొటేశ్వర రావు స్వీకరించారు. అందిన దరఖాస్తులలో 2 అలాట్మెంట్కు , 3 దరఖాస్తులు ఎస్టేట్ విభగానికి, 3 ప్లానింగ్ విభాగానికి సంబంధించినవి. ఈ దరఖాస్తులను ఆయా విభాగధికారులైన సెక్రెటరీ ఏ. శ్రీనివాస్, ఎస్టేట్ అధికారి లక్ష్మణ మూర్తి, చీఫ్ అర్బన్ ప్లానర్ సురేశ్ లకు దరఖాస్తులను అందజేసి పరిశీలించి వారంలోగా ఖచ్చితంగా పరిష్కారం కావాలని విఎంఆర్డిఏ కమిషనర్ పి. కొటేశ్వర రావు ఆదేశించారు. గత స్పందన దరఖాస్తుల పై సమీక్షిస్తూ త్వరగా పరిష్కరించాలని, తిరష్కరించిన వినతులకు ఎందుకు తిరష్కరించారో ఖచ్చితమైన కారణాలను రాయాలని అన్నారు.

**ఇంజినీరింగ్ పనుల పై వ్వారంగా నివేదికలివ్వండి**: స్పందన అనంతరం ఇంజినీరింగ్ పనుల పై ఈఈ వారీగా కమిషనర్ సమీక్షించారు. మాస్టర్ ప్లాన్ రహదారుల పనుల సమీక్షలో ఏ ఏ పని ఎంత శాతం పూర్తయ్యాయని, ఎప్పటికీ పూర్తవుతాయని ఆరా తీశారు. పని వారీగా ప్రగతి పై నివేదికలివ్వలని కోరారు. ప్రతి పని పై ఇంజినీర్లకు పూర్తి అవగాహన ఉండాలని, ప్రత్యక్షంగా క్షేత్రం లో ఉండి పర్యవేక్షించాలని సూచించారు. ప్రగతి నివేదికలను ప్రోగ్రాం

మేనేజ్మెంట్  సిస్టమ్ ద్వారా గ్రాఫికల్ గా ప్రెసెంటేషన్ ఉండాలని, అందుకు అవసరమైతే శిక్షణకు ఏర్పాటు చేయాలని సెక్రెటరీ కు సూచించారు.

ఈ  గ్రీవెన్స్ నందు  ఎస్.ఈ రామ్మోహన్ రావు , ఈఈ లు  బలరామ రాజు, భవాని శంకర్, మురళీకృష్ణ,  ఉమా శంకర్, బాచి నాయుడు , సోమశేఖర్ , డి. డి  దొర, ప్లానింగ్ అధికారులు సుశీల, సాయిబాబా   తదితరులు హాజరైనారు.

జారీ: పిఆర్ ఓ, వి ఎం ఆర్ డి ఏ